జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

సోమవారం | 9 | ఫిబ్రవరి | 2026 ◆ పేజీలు : 6

ప్రస్తుతం జరుగుతున్న కార్పొరేషన్, మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో కొత్తగూడెం కార్పొరేషన్ లో ఈసారి స్పష్టమైన మెజార్టీ ఏ పార్టీకి దక్కే అవకాశాలు చాలా తగ్గుతున్నాయన్న అంచనాలు రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తున్నాయి. కాంగ్రెస్, సీపీఐ, బీఆర్ఎస్ మూడు పార్టీలూ వేరువేరుగా బరిలో నిలవడంతో ఈ ఎన్నికలు త్రిముఖ పోరుగా మారాయి. దీని ఫలితంగా స్పష్టమైన ఆధిక్యం లేకుండా హంగ్ కార్పొరేషన్ ఏర్పడే పరిస్థితి కనిపిస్తోందన్నది ప్రధాన చర్చగా మారింది.

● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి

6 లో..




# స్పష్టతలేని బరి...
# హంగ్ సంకేతాలు..!?

- కొత్తగూడెం కార్పొరేషన్ లో అనిశ్చిత వాతావరణం
- స్పష్టమైన మెజార్టీకి దూరంగా మూడు ప్రధాన పార్టీలు
- కాంగ్రెస్, సీపీఐ, బీఆర్ఎస్ మధ్య త్రిముఖ పోరు
- మేయర్ పీఠం కోసం ఎన్నికల తర్వాతే అసలు రాజకీయాలు?
- ఇల్లందు, అశ్వరావుపేట మున్సిపాలిటీలలో కాంగ్రెస్ అనుకూలం..
- తొలిసారి ఖాతా తెరవనున్న బిజెపి..



# నేటితో ప్రచారానికి తెర..

- జిల్లావ్యాప్తంగా మున్సిపల్, కార్పొరేషన్ 'పురపోరు' ఉత్కంఠ
- కొత్తగూడెంలో హంగ్ సంకేతాలు
- ఇల్లందు, అశ్వరావుపేటలో పొత్తుల రాజకీయాలు
- ఇండిపెండెంట్లు కీలకంగా మారే ఛాన్స్

**భద్రాద్రి కొత్తగూడెం, జిల్లా ప్రతినిధి / ఇల్లందు, ఫిబ్రవరి 08, ప్రజాజ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరుగుతున్న కార్పొరేషన్, మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారానికి నేటితో తెరపడింది. గత కొన్ని రోజులుగా డప్పులు, మైకులు, ఆటోలతో ఊరేగిన ప్రచార హడావిడి ఇక మూగబోనుంది. ఇక మిగిలిన సమయం అభ్యర్థులు ఓటర్లను ప్రత్యక్షంగా కలుసుకుని ప్రసన్నం చేసుకునే ప్రయత్నాలకే పరిమితం కానుంది. ఫిబ్రవరి 11న జరగనున్న పోలింగ్ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఎన్నికల వాతావరణం ఉత్కంఠభరితంగా మారింది. ఈసారి జిల్లాలోని మూడు ప్రధాన పట్టణ ప్రాంతాల్లో రాజకీయ పరిస్థితులు ఒక్కొక్కలా కనిపిస్తున్నాయి. కొత్తగూడెం కార్పొరేషన్ లో స్పష్టమైన మెజార్టీకి దూరంగా పరిస్థితి ఉండగా, ఇల్లందు, అశ్వరావుపేట

మిగతా 2 లో...

## ప్రైవేట్ ఆసుపత్రులపై తనిఖీ చేసిన డిఎంహెచ్వో

- ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్యశాల జాబితాను ప్రదర్శించాలి
- ఐటీడీఏ పీవో సూచించిన రేట్ల ప్రకారం చార్జీలు వసూలు చేయాలి
- డి ఎం హెచ్ ఓ తుకారం రాథోడ్

**పాల్వంచ, కొత్తగూడెం కలెక్టరేట్, ఫిబ్రవరి 8, ప్రజా జ్యోతి:** కొత్తగూడెం ప్రాంతంలోని ప్రైవేటు ఆసుపత్రులపై డిఎం అండ్ హెచ్ ఓ తుకారం రాథోడ్ ఆదివారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు, ఈ సందర్భంగా కొత్తగూడెం లోని గాయత్రి నర్సింగ్ హోమ్, యామిని హాస్పిటల్, సిను ఈ ఎన్ టి తో పాటు పలు క్లినిక్ లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఎం అండ్ హెచ్ ఓ మాట్లాడుతూ ఆసుపత్రిలో

మిగతా 2 లో...



## మున్సిపాలిటీల్లో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ విజయవంతంగా పూర్తి

- జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి. పాటిల్

**పాల్వంచ, కొత్తగూడెం కలెక్టరేట్, ఫిబ్రవరి 8,ప్రజాజ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మున్సిపాలిటీలు , మున్సిపల్ కార్పొరేషన్ లకు నిర్వహించిన 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా, ఎన్నికల విధుల్లో పాల్గొన్న అధికారులు, ఉద్యోగులు , సహాయక సిబ్బందికి ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా చేపట్టిన ఓటింగ్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని పట్టణ స్థానిక



సంస్థల పరిధిలో పోస్టల్ బ్యాలెట్ కు సంబంధించి ఫారమ్–XIV స్వీకరణ, పోస్టల్ బ్యాలెట్ పేపర్ల జారీ, ఓటింగ్ నిర్వహణ

మిగతా 2 లో...

# నేటితో ప్రచారానికి తెర..

## ప్రైవేట్ ఆసుపత్రులపై తనిఖీ చేసిన డిఎంహెచ్వో





(మొదటి పేజీ తరువాయి...)

అందుబాటులో ఉన్న వైద్య సేవల జాబితాను స్పష్టంగా ప్రదర్శించాలని, సేవల ధరల జాబితాను ప్రజలకు కనిపించేలా ఉంచాలన్నారు, అదేవిధంగా ఐ టి డి ఏ ప్రాజెక్ట్ అధికారి సూచించిన రేట్ల ప్రకారం మాత్రమే చార్జీలు వసూలు వసూలు చేయాలని, విధులు నిర్వహిస్తున్న వైద్యుల పేర్ల జాబితాను ఉండేవిధంగా చూడాలన్నారు, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణను సక్రమంగా నిర్వహించాలని, అవసరమైన అన్ని పత్రాలను రిసెప్షన్ వద్ద అందుబాటులో ఉంచాలన్నారు, పి.ఎం.పి ఫస్ట్ ఎయిడ్ క్లినిక్ ల తనిఖీలో: అధిక శక్తి యాంటీబయాటిక్స్ నిల్వలో ఉన్నట్లు గుర్తించారు. ల్యాబ్ పరీక్షల కోసం రిఫరల్ స్లిప్ లు జారీ చేస్తున్నట్లు గమనించారు. రోగులకు ఇంజెక్షన్లు ఇస్తున్నట్లు గుర్తించారు. ఈ సందర్భంగా రెండు పి.ఎం.పి నోటీసులు జారీ చేశారు. 6 రోజుల్లోగా వివరణ సమర్పించాలని వారిని ఆదేశించారు, లేనిపక్షంలో తగిన చర్యలు తీసుకోబడతాయన్నారు, ఈ తనిఖీలు డిఎం అండ్ హెచ్ ఓ వెంట డాక్టర్ బద్రు, మోహన్ డిపిఎమ్ఓ తదితరులు ఉన్నారు.

## మున్సిపాలిటీల్లో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ విజయవంతంగా పూర్తి

(మొదటి పేజీ తరువాయి...)

తదితర అన్ని దశలను ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు పకడ్బందీగా అమలు చేసినట్లు తెలిపారు, ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 23 పోస్టల్ బ్యాలెట్ పేపర్లు ఫెసిలిటేషన్ సెంటర్ ద్వారా జారీ చేయగా, వాటిలో 22 బ్యాలెట్లు సేవా ఓటర్లకు అందజేయడం జరిగిందన్నారు, ఈ ప్రక్రియలో మొత్తం 23 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోగా, ఇందులో 13 మంది పురుషులు, 10 మంది మహిళలు ఉన్నారన్నారు, అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 27 పోస్టల్ బ్యాలెట్ పేపర్లు జారీ చేయగా అందులో 27 మంది సేవా ఓటర్లు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, ఇందులో 12 మంది పురుషులు, 15 మంది మహిళలు పాల్గొన్నారు అని అన్నారు, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మొత్తం 110 పోస్టల్ బ్యాలెట్ పేపర్లు జారీ చేయగా అందులో 110 మంది సేవా ఓటర్లు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించార నీ వీరిలో 63 మంది పురుషులు, 47 మంది మహిళలు ఉన్నారని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో, ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా విజయవంతంగా పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్పష్టం చేశారు.



### ఇండిపెండెంట్లు కీలకం..

కొత్తగూడెం కార్పొరేషన్ తో పాటు ఇల్లందు, అశ్వరావుపేట మున్సిపాలిటీల్లో కూడా పెద్ద సంఖ్యలో స్వతంత్ర అభ్యర్థులు బరిలో ఉన్నారు. ముఖ్యంగా కొత్తగూడెంలో హంగ్ పరిస్థితి ఏర్పడితే, ఒక్కో డివిజన్ లో గెలిచే ఇండిపెండెంట్ల మద్దతే మేయర్ ఎంపికను నిర్ణయించే స్థాయికి వెళ్లే అవకాశం ఉందన్న అంచనాలు బలంగా వినిపిస్తున్నాయి. దీంతో ప్రధాన పార్టీల దృష్టి ఫలితాల తర్వాత వీరి వైఖరిపైనే ఉండనుందని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి.

(మొదటి పేజీ తరువాయి...)

మున్సిపాలిటీల్లో మాత్రం కొంత స్పష్టత కనిపిస్తోంది.

**కొత్తగూడెం కార్పొరేషన్ లో హంగ్ ఖాయం..?**

కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో మొత్తం 60 డివిజన్లు ఉండగా, పాలక పక్షంగా నిలవాలంటే కనీసం 31 డివిజన్లలో గెలుపు సాధించాల్సి ఉంటుంది. అయితే ఈసారి కాంగ్రెస్, సీపీఐ, బీఆర్ఎస్ మూడు పార్టీలూ వేరు వేరుగా పోటీ చేయడం వల్ల త్రిముఖ పోరు ఏర్పడింది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ కు ఒక స్థాయి ఆధిక్యం ఉన్నప్పటికీ, కొత్తగూడెం నియోజకవర్గంలో సీపీఐ ఎమ్మెల్యే ఉండటంతో ఆ పార్టీకి బలమైన పట్టు ఉంది. అదే సమయంలో ప్రతిపక్ష ప్రధాన పార్టీగా బీఆర్ఎస్ కూడా గట్టి పోటీ ఇస్తోంది. అందుకే ఈ మూడు పార్టీల మధ్య ఓట్లు విభజన కావడం ఖాయమని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. దీంతో ఏ ఒక్క పార్టీ కూడా మ్యాజిక్ ఫిగర్ ను దాటే అవకాశాలు తక్కువగానే కనిపిస్తున్నాయి. ఇది కొత్తగా ఏర్పడిన కొత్తగూడెం కార్పొరేషన్ లో తొలిసారి హంగ్ పరిస్థితి ఏర్పడే అవకాశం ఉందన్న చర్చకు దారి తీసింది. ఒకవేళ అదే జరిగితే ఫలితాల అనంతరం మేయర్ పీఠం కోసం అసలు రాజకీయాలు మొదలయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. అదే సమయంలో బీజేపీ కూడా ఈసారి కార్పొరేషన్ ఎన్నికల్లో ఖాతా తెరవబోతుందన్న అంచనాలు ఉన్నాయి. ఒకటి రెండు డివిజన్లలో బీజేపీ గెలుపు సాధించే అవకాశం ఉందన్న ప్రచారం సాగుతోంది. గతంలో ఎ స్థానిక ఎన్నికల్లోను బీజేపీ ప్రభావం పరిమితంగా ఉండగా, ఈసారి కనీసం ఒకటి రెండు స్థానాల్లో విజయం సాధిస్తే రాజకీయంగా అది కీలక పరిణామంగా మారనుంది.

**ఇల్లందు మున్సిపాలిటీలో పొత్తుల సమీకరణలు..**

ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 24 వార్డులకు గాను 108 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ ఎలాంటి పొత్తులు లేకుండా అన్ని 24 వార్డుల్లోనూ ఒంటరిగా పోటీ చేస్తోంది. మరోవైపు ప్రతిపక్ష బీఆర్ఎస్ సీపీఐ, సీపీఎం, ప్రజాపంథా మాస్ లైన్ పార్టీలతో పొత్తు కుదుర్చుకుని ఎన్నికల బరిలోకి దిగింది. ఈ పొత్తులో భాగంగా బీఆర్ఎస్ 20, సీపీఐ 2, సీపీఎం 1, ప్రజాపంథా మాస్ లైన్ 1 స్థానాల్లో పోటీ చేస్తోంది. అదే సమయంలో బీజేపీ 17, జనసేన 7, బీఎస్పీ 1 స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టగా, స్వతంత్రులు 36 వార్డుల్లో పోటీ చేయడం ఇల్లందు ఎన్నికలను మరింత ఉత్కంఠగా మార్చింది. కాంగ్రెస్ ఒంటరిగా బరిలో ఉండటం, బీఆర్ఎస్ వామ పక్ష కూటమితో పోటీ చేయడం వల్ల ప్రధాన పోటీ ఈ రెండు మధ్యనే ఉంటుందన్న అంచనాలు వినిపిస్తున్నప్పటికి .. అధికార కాంగ్రెస్ పార్టీకి చైర్ పర్సన్ పదవిని కైవసం చేసుకునే అవకాశాలు మెండుగా ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ప్రతిపక్ష బీఆర్ఎస్ బీఆర్ఎస్ పార్టీ పొత్తుల రాజకీయాలతో కొన్ని వార్డుల్లో ప్రభావం చూపలేని అభ్యర్థులను ఎన్నికల బరిలో నిలిపినట్టు తెలుస్తోంది. ఆ పార్టీ చేసిన తప్పిదము, ఈ సమీకరణలన్నీ కలిపి అధికార కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా మారుతున్నాయన్న అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

**కాంగ్రెస్ కు అనుకూల వాతావరణం..**

అశ్వరావుపేట మున్సిపాలిటీలో మాత్రం పరిస్థితి కొంత భిన్నంగా ఉంది. అక్కడ కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన ఆధిక్యం ఉందన్న అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతోంది. చైర్ పర్సన్ పదవిని కాంగ్రెస్ దక్కించుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పరిశీలకులు భావిస్తున్నారు. దీంతో జిల్లాలోని మూడు పట్టణాల్లో ఒకే విధమైన రాజకీయ చిత్రం లేకుండా వేర్వేరు ఫలితాలు వచ్చే అవకాశం ఉందన్న చర్చ సాగుతోంది. మొత్తంగా చూస్తే, జిల్లాలోని మున్సిపల్ – కార్పొరేషన్ ఎన్నికలు ఈసారి సాధారణంగా కాకుండా తీవ్రమైన ఉత్కంఠతో సాగుతున్నాయి. ప్రచారం ముగిసిన తర్వాత ఓటర్లు ఎవరిని ఆదరిస్తారు..? ఏ పట్టణంలో ఎవరి జెండా ఎగురుతుంది..? అన్నది ఫిబ్రవరి 11న జరిగే పోలింగ్ తో తేలనుంది. ఫలితాల వరకు జిల్లా రాజకీయాలు ఉత్కంఠలోనే ఉండనున్నాయి.

## 12వ తేదీ సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

- ఐఎన్టీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ భూక్య నాగేశ్వరరావు పిలుపు



**టేకులపల్లి,ఫిబ్రవరి 08,ప్రజాజ్యోతి:** కేంద్రం ప్రవేశపెట్టనున్న నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా 12వ తేదీ నుంచి తలపెట్టిన సార్వత్రిక సమ్మెకు సంబంధించి సంఘటిత, అసంఘటిత కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని ఐఎన్టీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ భూక్య నాగేశ్వరరావు, ఏఐటీయూసీ అదనపు కార్యదర్శి మిరియాల రంగయ్య, సీఐటీయూ అధ్యక్షుడు మంద నరసింహారావు, ఐఎఫ్టియు సాదినేని వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.కోయగూడెం ఓపెన్ కాస్ట్ మొదటి షిఫ్ట్ లో ఐఎన్టీయూసీ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఉపేందర్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన గేట్ మీటింగ్లో యూనియన్ నాయకులు మాట్లాడుతూ దేశంలో 40 కోట్ల కార్మికవర్గానికి అన్యాయం చేసే ఈ నాలుగు కోడ్లను రద్దు చేయాలనే ఈ సార్వత్రిక సమ్మె ద్వారా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని హెచ్చరించారు.కోయగూడెం ఓపెన్ కాస్ట్ లో జాక్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు కార్మిక కోడ్లు కార్మిక వ్యతిరేకమని ఆరోపిస్తూ, వాటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ 12వ తేదీ నుంచి దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె నిర్వహించనున్నట్లు కార్మిక సంఘాల నాయకులు ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను హరించే విధంగా కొత్త కార్మిక చట్టాలను తీసుకువచ్చిందని వారు విమర్శించారు. ఈ 4 కోడ్ల వల్ల ఉద్యోగ భద్రత కోల్పోవడం, సమ్మె హక్కుపై ఆంక్షలు, యజమానులకు అధిక స్వేచ్ఛ లభించడం వంటి పరిణామాలు తలెత్తుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మిక కోడ్లలో భాగంగా తీసుకువచ్చిన పారిశ్రామిక సంబంధాల కోడ్ – 2020, సామాజిక భద్రత కోడ్, వృత్తి భద్రత,ఆరోగ్యం & పని పరిస్థితుల కోడ్,వేతనాల కోడ్ కార్మికుల జీవితాలపై ప్రతికూల ప్రభావం చూపుతాయని తెలిపారు. ముఖ్యంగా లేఅఫ్, రిట్రెంచ్మెంట్,క్లోజర్ విషయంలో ప్రభుత్వ అనుమతుల పరిమితిని పెంచడం వల్ల ఉద్యోగ భద్రత దెబ్బతింటుందని పేర్కొన్నారు.సమ్మె హక్కుపై కఠిన ఆంక్షలు విధించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, కార్మిక సంఘాల బలాన్ని తగ్గించాలనే ఉద్దేశంతోనే ఈ చట్టాలు తీసుకువచ్చారని ఆరోపించారు.కార్మికుల దీర్ఘకాల పోరాటాల ఫలితంగా సాధించిన హక్కులను ఈ కోడ్ల ద్వారా హరించేందుకు ప్రయత్నం జరుగుతోందని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ కార్మిక వ్యతిరేక విధానాలను ఉపసంహ రించుకోవాలని,లేనిపక్షంలో సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. 12వ తేదీ సార్వత్రిక సమ్మెకు అన్ని రంగాల కార్మికులు, ఉద్యోగులు సంపూర్ణంగా మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలోఏఐటీయూసీ, బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్, ఫిట్ సెక్రెటరీ, హరి సింగ్, బాలాజీ, ఐ ఎన్ టీయూ సి అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ బాసు, అశోక్,ఐ ఎఫ్ టీ యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీతారామయ్య, ప్రసాద్,సీఐటీయూ చందర్ ,వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మెయిన్ ఆస్పత్రిలో సూపర్ స్పెషాలిటీ హెల్త్ క్యాంప్

- 125 మంది రోగులకు పరీక్షలు
- కార్డియాలజీ, న్యూరో, గ్యాస్ట్రో, యురాలజీ, నెఫ్రాలజీ తదితర విభాగాల్లో సేవలు




**కొత్తగూడెం సింగరేణి, ఫిబ్రవరి 8 ప్రజాజ్యోతి:** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆదివారం కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్ నందు సూపర్ స్పెషాలిటీ హెల్త్ చెకప్ క్యాంప్ నిర్వహించబడింది. అమోర్ హాస్పటల్, హైదరాబాద్ వారి వైద్య నిపుణులచే కార్డియాలజీ, న్యూరాలజీ, యురాలజి, నెఫ్రాలజీ, గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగాలలో చికిత్సలను నిర్వహించారు. సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పదవీ విరమణ చేసిన ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో ఈ క్యాంప్‌లో పాల్గొన్నారు. మొత్తం 125 మంది రోగులు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. విభాగాల వారీగా కార్డియాలజీ :45, గ్యాస్ట్రో ఎంట్రాలజీ :14, న్యూరాలజీ:46, యూరాలజీ:8 & నెఫ్రాలజీ:12 మొత్తం – 125 మంది పరీక్షలు చేయించుకున్నారు. ఈ హెల్త్ క్యాంప్‌ను చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డి.కృష్ణ భాస్కర్ ఆదేశాల మేరకు, డైరెక్టర్ (పా) గౌతమ్ పొట్రు సలహా, చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆర్.కిరణ్ రాజ్ కుమార్ సూచనలతో ఏర్పాటు చేశా రు. అడిషనల్ సీఎంవో ఉష పర్యవేక్షణలో ఈ సూపర్ స్పెషాలిటీ మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లలిత, మెయిన్ హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చుక్కే కాదు... ముక్క కూడా

- ఓటు కోసం చిత్ర విచిత్ర తాయిలాలు



**అశ్వారావుపేట, ఫిబ్రవరి 08, ప్రజాజ్యోతి :** ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు పార్టీలు కొత్త కొత్త ఆలోచనలతో పడరాని పాట్లు పడుతున్నాయి... డబ్బు... మద్యం కొందరైతే మహిళలకు చీరలు వంటి తాయిలాలు అందించేవారు.. ఇప్పుడు కొత్త రకమైన విధానాలతో ఓటర్లు ఆకట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నారు.. 8వ వార్డులో ఓ ప్రధాన పార్టీకి చెందిన అభ్యర్థి ఓటర్ దేవుళ్ళ అనుగ్రహం పొందేందుకు ప్రతి ఇంటికి కిలో.. అర కిలో చొప్పున మటన్ నైవేద్యంగా పంపించి ప్రసన్నం చేసుకునే ప్రయత్నం చేశారు. అభ్యర్థులు పడుతున్న పాట్లు చూస్తుంటే కొందరు విస్తు పోతుంటే మరికొందరు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థిని ఆశీర్వదించండి



**ఇల్లందు, ఫిబ్రవరి 8, ప్రజాజ్యోతి:** మున్సిపల్ ఎన్నికల్లో ఐక్య కూటమి బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ 21వ వార్డు అభ్యర్థి ధనాల శ్రీనివాస్ బాబు ను వార్డు ప్రజలు ఆదరించాలని కోరుతూ ఆదివారం వార్డులో ఆ పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలకు నిస్వార్థంగా సేవ చేసేందుకే 21వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు, ఈనెల 11న జరగనున్న ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఇతర పార్టీలు ఎన్ని ప్రలోభాలకు గురిచేసిన ప్రజలు 21వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి ధనాల శ్రీనివాస్ బాబు వైపే ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో 21వ వార్డు ఇంచార్జ్ అబ్దుల్ నబీ, నాయకులు మద్ది మల్లేష్, ఎండి రఫీ, చందర్ పాసి, సైదులు, మాస్ లైన్ పార్టీ నాయకులు అనిఫా, సీత, గౌసియా, ఫరిదా, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటా



**ఇల్లందు, ఫిబ్రవరి 8, ప్రజాజ్యోతి:** మున్సిపల్ పరిధిలోని ఏడవ వార్డులో ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటానని ఏడవ వార్డు స్వతంత్ర అభ్యర్థి ముద్రగడ వంశీ స్పష్టం చేశారు.. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం వార్డులో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ముద్రగడ వంశీ మాట్లాడుతూ నిస్వార్థంగా ప్రజా సేవ చేసేందుకు ముందుకు వస్తున్న తనను వార్డు ప్రజలు ఆదరించి కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. నీతి, నిజాయితీతో పని చేస్తానని, ఒక్క అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. వార్డులో పేదల అభ్యున్నతి సంక్షేమంతో పాటు ఇతర రంగాలను అభివృద్ధి చేసేందుకు తీవ్రమైన కృషి చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి నగర్ సర్పంచ్ చాందావత్ రమేష్ బాబు, టీడీపీ సీనియర్ నాయకులు శ్యామ్ తీవారి, కారు నర్సన్న, ముద్రగడ అఖిల్, రాజురి ప్రకాష్, అయ్యోరి నాగరాజు, దాసరి గోపాల్ కృష్ణ, ముక్కు శ్రీవెద్, వినయ్, పొదిల శ్యామ్, అజాద్, బాసాని నవీన్, హేమంత్, సిధార్థ, ప్రజలు పాల్గొన్నారు.

## కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించండి



**ఇల్లందు, ఫిబ్రవరి 8, ప్రజాజ్యోతి:** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 17వ వార్డు స్వతంత్ర అభ్యర్థి కంచర్ల శ్రీనివాస్ రావు కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఆదివారం వార్డులో ప్రచారం నిర్వహించారు. తనను వార్డు ప్రజలు ఆదరించి ఓట్లు వేసి గెలిపిస్తే వార్డులో రోడ్లు, డ్రైనేజీ, వీధిలైట్లు, ఎప్పటికప్పుడు వీధులన్నీ శుభ్రంగా ఉంచేందుకు కృషి చేస్తానని తెలిపారు. రేషన్ కార్డులు, పెన్షన్లు వచ్చేలా చూస్తానన్నారు. ఎప్పటికప్పుడు మున్సిపల్ అధికారులతో మాట్లాడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ముందుంటానని పేర్కొన్నారు. ఈనెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కత్తెర గుర్తుపై ఓటు వేసి ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థిని గెలుపుకై ముమ్మర ప్రచారం



**ఇల్లందు, ఫిబ్రవరి 8, ప్రజాజ్యోతి:** మున్సిపల్ ఎన్నికల్లో ఐక్య కూటమి బలపరిచిన బిఆర్ఎస్ అభ్యర్థిని కటకం పద్మావతి గెలుపుకై మాజీ కార్పొరేటర్ రామారావు ఆదివారం వార్డులో ఇంటింటికి ముమ్మర ప్రచారం నిర్వహించారు. మాజీ మున్సిపల్ కౌన్సిలర్ గా కటకం పద్మావతి వార్డు అభివృద్ధి కోసం ఎంతో కృషి చేయడం జరిగిందని, మరల ప్రజలు ఆశీర్వదిస్తే వార్డును మరింత అభివృద్ధి చేయడం సాధ్యమవుతుందన్నారు. ఈనెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో ఐక్య కూటమి బలపరిచిన బిఆర్ఎస్ అభ్యర్థిని కటకం పద్మావతి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఓట్ల కోసం ఇతర పార్టీలు వస్తే వారికి సహకరించవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, ప్రజలు పాల్గొన్నారు.



## 24వ డివిజన్లో విస్తృత ప్రచారం




**కొత్తగూడెం సింగరేణి, ఫిబ్రవరి 8 – ప్రజాజ్యోతి:** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా 24వ డివిజన్ చమన్ బస్తీ, బర్మాక్యాంప్ నందు కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎం.ఏ. రజాక్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు గొల్లపల్లి దయానంద్ అధ్వర్యంలో 24వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గొల్లపల్లి సత్యానంద్ (అశోక్) హస్తం గుర్తు పై తమ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని ప్రచారం చేసారు. ఓటర్లను కలిసి కోరుతు గడప గడపకు తిరుగుతు ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజి మున్సిపల్ కౌన్సిలర్ వనచర్ల విమల, వనచర్ల స్వామి(కొండ), వలస కుమార్, జాన్ ప్రకాష్, ఎం.శ్రీనివాస్, ఎం.ఎ.రహమాన్, చంటి, సామంతుల శంకర్, 24వ డివిజన్ ఎన్నికల పరిశీలకుడు వెంకట్ రెడ్డి, ఎం.ఎ.సవీర్, లుషి, చమన్ బస్తీ , బర్మా క్యాంపు యువత , మహిళలు, తడితరులు పాల్గొన్నారు.

## యామిని మల్టీస్పెషల్టి హాస్పిటల్ వారిచే ఉచిత వైద్య శిబిరం






**ఆళ్ళపల్లి. ఫిబ్రవరి 8. ప్రజాజ్యోతి :** ఆళ్ళపల్లి మండల మర్కోడు పంచాయతీ లో ఆదివారం సర్పంచ్, సుతారి. రమాదేవి ఉప సర్పంచ్ వగలబోయిన సతీష్ మరియు వార్డు సభ్యులు. ఆధ్వర్యంలో పంచాయతీ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, కొత్తగూడెం యామిని మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో భారీ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ ప్రజాప్రతినిధులు రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. వైద్య సేవలు అందించిన నిపుణులు. డాక్టర్ బి. నరసింహ జీవన్ కుమార్ ఎముకలు మరియు కీళ్ల వ్యాధుల నిపుణులు. డాక్టర్ సిరిశెట్టి యామిని కుమారి చిన్న పిల్లల మరియు నవజాత శిశువుల నిపుణులు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామంలోని పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యమని తెలిపారు. శిబిరానికి వచ్చిన రోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేశారు. ఎముకల సమస్యలు, పిల్లల ఆరోగ్యం, మరియు ఇతర సాధారణ రోగాలకు సంబంధించి వైద్యులు తగిన సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో. ముప్పారపు రాము. దొడ్డి రాము. ఎస్కే పర్వీన్. సుతారికృష్ణా. బూర్ణ రవి వార్డు సభ్యులు, ఆసుపత్రి సిబ్బంది మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వనవాసీకి వాటర్ బాటిల్స్, పెన్నులు వితరణ



**చర్ల, ఫిబ్రవరి 08: ( ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో ఆదివారం వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్ది నిలయం విద్యార్థులకు రైస్ పేట గ్రామానికి చెందిన పోలిన చిన్నారి కుమారుడు పోలిన రవీంద్ర – సాహిత్య కుమార్తె నివేదిక జన్మదినం సందర్భంగా విద్యార్థులకు భోజనంతో పాటు వాటర్ బాటి ల్స్, పెన్నులు, పెన్సిల్స్, స్కెచ్ పెన్నులు, పండ్లను అందచేసారు. ఈ సందర్భం గా జరిగిన కార్యక్రమంలో వనవాసీ నిలయ కమిటీ సభ్యురాలు పోలిన రమాదేవి మాట్లాడుతూ విద్యార్థుల చదువులకు సహకరిస్తున్న దాతల సహకారం మరువలేనిదని మారుమూల గ్రామాల నుండి ఇక్కడికి వచ్చి క్రమశిక్షణతో విద్యనభ్యసిస్తున్న వారికి సహకరిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు సైతం ఇటువంటి అవకాశాలను అందిపుచ్చుకొని పట్టుదలతో చదివి ఉన్నత స్దితికి చేరుకోవాలని విజ్ఞప్తి చేసారు. చిన్ననాటి నుండే ప్రణాళికాబద్ధంగా చదివి ప్రయోజకులు కావాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్ది నిల యకమిటీ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ, ఉపాధ్యక్షులు గోగికార్ రాంలక్ష్మ ణ్, కమిటీ సభ్యులు లవన్ కుమార్ రెడ్డి, పాసికంటి శ్రీదేవి, వనవాసీ ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్‌బాబు, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి పాల్గొన్నారు.

## 10 కిలోల ఐఈడి బాంబుల నిర్వీర్యం





**చర్ల, ఫిబ్రవరి 8(ప్రజా జ్యోతి ):** ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని కాంకేర్ జిల్లాలోని భ ద్రతా దళాలు మరోసారి నక్సల్ వ్యతిరేక ప్రచారంలో భారీ విజయాన్ని సాధించాయి. కాంకేర్–నారాయణ్‌పూర్ సరిహద్దు ప్రాంతంలో నక్సలైట్లు అమర్చిన మూడు శక్తివంతమైన ఐఈడి లను స్వాధీనం చేసుకుని సురక్షితంగా నిర్వీర్యం చేశారు. పార్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మురుల్నప గ్రామంలోని అటవీ కొండ ప్రాంతాలలో డి ఆర్ జి ,బి ఎస్ ఎఫ్ సంయుక్త బృందం సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్న సమయంలోభద్రతా దళాలకు హాని కలిగించే ఉద్దేశ్యంతో నక్సలైట్లు ఆ ప్రాంతంలో రెండు ప్రెషర్ కుక్కర్ ఐ ఈ డి లు ఒక్కొక్కటి సుమారు 5 కిలోల బరువు, ఒక బీర్ బాటిల్ ఐ ఈ డి లను అమర్చారు. వాటిని స్వాధీనం చేసుకున్న తర్వాత బాంబు డిస్పోజల్ స్క్వాడ్ బృందం అత్యంత జాగ్రత్తగా భద్రతతో వాటిని అక్కడికక్కడే నిర్వీర్యం చేసారు . భద్రతా దళాల అప్రమత్తతో ప్రమాదం తప్పిందని అధికారులు అన్నారు. పార్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో చట్ట పరమైన చర్యలు తీసుకుంటున్నట్లు పోలీసు తెలిపారు. ఈ ప్రాం తంలో నక్సలైట్లకు వ్యతిరేకంగా ప్రచారం ముమ్మరం చేయబడింది అని అధికారులు అన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థినిని ఆశీర్వదించండి


**ఇల్లందు, ఫిబ్రవరి 8, ప్రజాజ్యోతి:** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 19వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని పత్తి స్వప్న రంజిత్ ను వార్డు ప్రజలు ఆశీర్వదించాలని కోరుతూ ఆదివారం ప్రచారం నిర్వహించారు. గత మున్సిపల్ పాలకవర్గంలో స్వతంత్ర అభ్యర్థిగా 19వ వార్డు కౌన్సిలర్ గా గెలిచి వార్డులో నెలకొన్న ఎన్నో సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. వార్డులో సమస్యలను ఎప్పటికప్పుడు అధికార దృష్టికి తీసుకు వెళ్తూ కాలయాపన కాకుండా త్వరితగతిన ఆ సమస్యలను పరిష్కరించడం జరిగిందని గుర్తు చేశారు. ఈనెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 19వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిని పత్తి స్వప్న రంజిత్ చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏ టు జెడ్ శ్రీనివాస్, మక్బూల్, ప్రేమ్ కుమార్, సాపాటి రాజు, మధుబాబు, అజ్జు, బంగారు శ్రీనివాస్, సత్యం, భాష, శివాజీ, అతహార్, పవన్, చింటూ, సింధు, శోభ, అలివేలు, పద్మ, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.





# వంశీ గెలుపు కోసం ఎమ్మెల్యే ప్రచారం





**ఇల్లందు, ఫిబ్రవరి 8, ప్రజాజ్యోతి:** మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మూడవ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి అజ్మీర వంశీ గెలుపు కోసం ఆదివారం ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రచారం నిర్వహించారు. ప్రతి బస్తీకి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అజ్మీర వంశీ చేదు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. మూడో వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేసే బాధ్యత తనదేనని, కాంగ్రెస్ అభ్యర్థి అజ్మీర వంశీ ని గెలిపించే బాధ్యత వార్డు ప్రజలేదని అన్నారు. ప్రజల ఆశీర్వాదాలతో రాష్ట్రంలో కొలువుతీరిన ప్రజా ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని తప్పనిసరిగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పుడే ఏమి చేయలేని పార్టీలు ఇప్పుడు ఎన్నికల సమయంలో తమ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే అది చేస్తాం ఇది చేస్తామని ప్రజల ప్రగల్భాలు పలుకుతున్నారని విమర్శించారు. ఓట్ల కోసం వచ్చే ఇతర పార్టీల వారికి సహకరించవద్దన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కొక్కు నాగేశ్వరరావు, నాయకులు మూల మధుకర్ రెడ్డి, వత్స వెంకన్న, నయీమ్, గుండపల్లి సతీష్, శ్వేత, రాజేందర్, దాసు, కవిత, దండుగుల శివ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## స్వతంత్ర అభ్యర్థి శివ కిరణ్ ను గెలిపించండి





**ఇల్లందు, ఫిబ్రవరి 8, ప్రజాజ్యోతి:** మున్సిపల్ ఎన్నికల్లో 22వ వార్డు స్వతంత్ర అభ్యర్థి కొర్లపాటి శివ కిరణ్ ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర బీసీ బహుజన సంఘాల జేఏసీ కన్వీనర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ కోరారు. ఆదివారం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 22వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గతంలో మాజీ కౌన్సిలర్ గా కొర్లపాటి శివ కిరణ్ తల్లి కొర్లపాటి భాగ్యమ్మ హయాములో వార్డులో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. వార్డు ప్రజలు ఆలోచించి స్వతంత్ర అభ్యర్థి కొర్లపాటి శివ కిరణ్ ను గెలిపిస్తే వార్డులో నెలకొన్న మరెన్నో సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా వార్డు సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉన్న శివకిరణ్ ను వార్డు ప్రజలు ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మడత వెంకట్ గౌడ్ అభిమానులు, 22వ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## గుగులోతు ఉషా ను గెలిపించండి



**ఇల్లందు, ఫిబ్రవరి 8, ప్రజాజ్యోతి:** మునిసిపల్ ఎన్నికల్లో 11వ వార్డు స్వతంత్ర అభ్యర్థిని గుగులోతు ఉషా కత్తెర గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరుతూ ఆదివారం వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. విద్యావంతులైన గుగులోతు ఉషా కు వార్డు సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉంటుందని, వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయడం ప్రజలకు వివరించారు. అంతేకాకుండా గుగులోత్ ఉషా తండ్రి బాబురావు సింగరేణి సంస్థలో సుదీర్ఘ కాలం పనిచేసే పదవి విరమణ పొందాడని, స్థానికంగా అదే వార్డులో గత కొన్ని ఏళ్ల నుండి నివాసం ఉంటున్నారని, వార్డు ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బాబురావు, భారతి, శ్రావణ్, ఫైజన్, సునీత, రాజ్ కుమార్, బిందు, సునీత, సతీష్, వినోద్, యాకూబ్, మధు తదితరులు పాల్గొన్నారు.

## మార్పు కోసం.. మన ఇంటి ఆడబిడ్డను ఆదరించండి



**ఇల్లందు, ఫిబ్రవరి 8, ప్రజాజ్యోతి:** మున్సిపల్ ఎన్నికల్లో 23వ వార్డు మార్పు కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని, మన ఇంటి ఆడబిడ్డ కొండపల్లి సరిత గణేష్‌ను ఆదరించాలని కోరుతూ ఆదివారం ఇంటింటి ప్రచారం ముమ్మరం చేశారు. 23వ వార్డు 24వ ఏరియా అంటే కేవలం ఒక ప్రాంతం కాదని, అది మన ఇల్లు అని, మన ఇంటి సమస్యలు తీరాలన్నా, మన గల్లీలు బాగుండాలన్నా మన బాధ తెలిసిన వారు అధికారంలో ఉండాలని కోరారు. మన వార్డు అభివృద్ధి కోసం, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థినిగా మీ ముందుకు వస్తున్న కొండపల్లి సరిత గణేష్ చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వార్డులో రోడ్ల సమస్యలు, ప్రతి గల్లీలో పారిశుధ్యం మెరుగుపర్చడం, దోమల నివారణ, కోతుల బెడద కు శాశ్వత పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల కోసం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరుగుతుందని, 23వ వార్డులో అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు వచ్చేలా కృషి చేస్తానని తెలిపారు. వార్డు ప్రజలు తప్పనిసరిగా చేదు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, 23వ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## స్వతంత్ర అభ్యర్థికే వార్డు ప్రజల మద్దతు

**ఇల్లందు, ఫిబ్రవరి 8, ప్రజాజ్యోతి:** మున్సిపల్ ఎన్నికల్లో 14వ వార్డు స్వతంత్ర అభ్యర్థి సంద ప్రవీణ్ కే వార్డు ప్రజల మద్దతు తెలుపుతున్నారు. ఆదివారం జరిగిన ఎన్నికల ప్రచారంలో ప్రజల నుండి అనుహ్యస్పందన వస్తుందని అభ్యర్థి సంధ ప్రవీణ్ తెలిపారు. ఈనెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కత్తెర గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. గత మున్సిపల్ పాలకవర్గంలో కౌన్సిలర్ గా తన భార్య సంద బిందు వార్డును ఎంతో అభివృద్ధి చేసిందని, డ్రైనేజీలు, రోడ్లు, విద్యుత్ స్తంభాలు, వీధిలైట్లు లేని గల్లీలలో వాటిని ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. వార్డు ప్రజలు తనను ఆదరించి ఓట్లు వేసి గెలిపిస్తే వార్డును మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. మాజీ వార్డ్ కౌన్సిలర్ సంద బిందు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# మున్సిపల్ ఎన్నికలపై పకడ్బందీగా నిఘా

**ఇల్లందు, ఫిబ్రవరి 8, ప్రజాజ్యోతి:** ఈనెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఇల్లందు డిఎస్పి యు. వెంకన్న బాబు తెలిపారు. ఆదివారం స్థానిక విలేకరులతో డిఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సాధించినట్లు పేర్కొన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే కేసులు తప్పవని హెచ్చరించారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పకడ్బందీ భద్రత ఏర్పాట్లు చేశామన్నారు.



ప్రచార గడువు ముగిసిన తర్వాత ఎలాంటి ర్యాలీలు, సభలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించవద్దని కోరారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో జరిగేందుకు చెక్‌పోస్టులు, వీడియో సర్వెలెన్స్ బృందాలు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని తెలిపారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అక్రమ మద్యం కట్టడిపై ప్రత్యేక దృష్టి సారించామని, ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే వారిపై పోలీస్ నిఘా నిరంతరం ఉంటుందన్నారు. ఎవరైనా ఓటర్లను భయభ్రాంతులకు గురి చేసేలా వ్యవహరించినా, డబ్బు, మద్యం లేదా ఇతర ప్రలోభాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటూ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈనెల 9వ తేదీ సాయంత్రం 5 గంటలకు ఎన్నికల ప్రచారం ముగుస్తున్న నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని నిక్కచ్చిగా అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రజలు ఎన్నికల నియమావళిని గౌరవించి శాంతియుత ఎన్నికలకు సహకరించాలని కోరారు. ప్రచారానికి బయటి నుంచి వచ్చిన వ్యక్తులు ఈనెల 9వ తేది సాయంత్రం 5 గంటలలోపు ఇల్లందు మున్సిపల్ పరిధిని ఖాళీ చేసి వెళ్లాల్సిందేనని తెలిపారు. ఇల్లందు ఓటర్లు ఉత్సాహంగా ముందుగానే పోలింగ్ స్టేషన్ చేరుకొని వారి ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత



**టేకులపల్లి, ఫిబ్రవరి 08, ప్రజాజ్యోతి:** మండల పరిధిలోని ముత్యాలంపాడు క్రాస్ రోడ్ వద్ద ఆదివారం టేకులపల్లి ఎస్సై రాజేందర్ వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ముర్రేడు వాగు నుంచి ఇసుకతో వస్తున్న ట్రాక్టర్ను ఆపి డ్రైవర్ ను అనుమతి పత్రాలు అడగగా నా వద్ద ఎటువంటి అనుమతి పత్రాలు లేవని తెలిపాడు అని ఎస్ఐ తెలిపారు. దీంతో ట్రాక్టర్ ను టేకులపల్లి పోలీస్ స్టేషన్ తరలించి సీజ్ చేసి, ట్రాక్టర్ పై కేసు నమోదు చేశారు. ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సర్వ మానవ శ్రేయస్సే రామతత్వం

- 250 మంది భక్తులు అచ్చంపేట నుండి భద్రాచలం పాదయాత్ర
- సత్యం, ధర్మం శ్రీరాముని మార్గాలు..వాసుదేవ గురుస్వామి





**అశ్వారావుపేట, ఫిబ్రవరి 08, ప్రజాజ్యోతి:** సర్వమానవ శ్రేయస్సే శ్రీరామ తత్వమని, సత్యం ధర్మం శ్రీరాముని మార్గాలని అఖిలభారత హరేరామ హరేకృష్ణ ఫౌండేషన్ సంస్థ నిర్వాహకులు వాసుదేవ గురు స్వామి( ఉంగరాల వీరవెంకట సుబ్బారావు ) అన్నారు. శ్రీ సీతారామచంద్ర స్వామి దివ్య రథోత్సవ పాదయాత్ర సమితి ఆధ్వర్యంలో 15వ రథయాత్ర 250మంది భక్తులతో అచ్చంపేట నుండి భద్రాచలం పాదయాత్ర ఆరో రోజుకు అశ్వారావుపేట చేరుకుంది. ఈ పాదయాత్ర బృందానికి స్థానిక షిర్డీసాయి సేవా సమితి సభ్యులు ఘనంగా స్వాగతం పలికి వచ్చిన వారికి అల్పాహారం విడిది ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గురుస్వామి మాట్లాడుతూ శ్రీరామచంద్రుడు తండ్రి మాట కోసం పాదయాత్రగా వనవాసం చేశారని, అందులో కూడా లోకకళ్యాణం ఇమిడి ఉందన్నారు. సర్వ మానవులను ఉద్ధరించడమే రామతత్వం అని రాముని కన్నా మించినది రామతత్వమన్నారు. ఈ కార్యక్రమంలో పాదయాత్ర బృందం అధ్యక్షులు పేర్నిడి వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, భావిశెట్టి బుజ్జారి, యేలూరి శ్రీనివాస్, షిర్డీసాయి సేవ సమితి సభ్యులు పంబిహరిబాబు, మంగదొడ్డి మురళి, కేత ధనరాజు, సుమాదేవి, ముళ్ళపూడి సూరిబాబు, శ్రీదేవి, తిరుమలశెట్టి అప్పారావు, పృధ్వి, శివ శంకర్, గౌరీ, రమాదేవి, స్వప్న, కుమారి, పావని, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## వార్డు ప్రజలకు సేవ చేయడమే లక్ష్యం





**ఇల్లందు, ఫిబ్రవరి 8, ప్రజాజ్యోతి:** మున్సిపల్ ఎన్నికల్లో 17వ వార్డు ప్రజలు తనను ఆదరించి గెలిపిస్తే ప్రజాసేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పెండెల రాజు స్పష్టం చేశారు. ఆదివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ తనను వార్డు ప్రజలు తనను ఆశీర్వదించి చేతి గు ర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. తనకు కౌన్సిలర్ గా అవకాశం కల్పించిన వార్డు ప్రజల రుణం తీర్చుకునేందుకు తాను, తన అన్న పెండేల హరికృష్ణ సహకారంతో వార్డులో అర్హులైన ప్రతి పేదల ఇంట్లో పెండ్లి ఖర్చులకు రూ. 5 వేలు సహాయం చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా గర్భిణీ స్త్రీల డెలివరీ ఖ ర్చులకు రూ.5 వేలు, పేద ప్రజలు ఎవరైనా మృతిచెందితే వారి దహన సం స్కా రాలకు రూ. 5వేలు సహాయం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ ఖర్చులను తా ను, తన అన్న సహకారంతో చేయనున్నామన్నారు. వార్డు ప్రజలు ఆలోచిం చి ఈ నెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో తనకు ఓటు వేసి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందజేయడం జరుగుతుందని గుర్తు చేశారు. అదేవిధంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య సహకారముతో వా ర్డులో నెలకొన్న ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని, నిత్యం వా ర్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ అండగా ఉంటానని స్పష్టం చేశారు.

## ఉల్లింగ విజయలక్ష్మిని ఆశీర్వదించండి



**ఇల్లందు, ఫిబ్రవరి 8, ప్రజాజ్యోతి:** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 16వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఉల్లింగ విజయలక్ష్మి ని వార్డు ప్రజలు ఆశీర్వదించాలని కోరుతూ ఆదివారం గడపగడపకు ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో ఇల్లందు మున్సిపాలిటీ మరింత అభివృద్ధి జరగడం సాధ్యమవుతుందని, తనను ప్రజలు దీవించి చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే వార్డును సైతం అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ప్రజలను కోరారు. మున్సిపల్ ఎన్నికల్లో ఓట్లు అడిగే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీకే ఉందని, వార్డు ప్రజలు ఆలోచించి ఈ నెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో ఓట్లు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన మాజీ సర్పంచ్ కోరం ఉమా



**టేకులపల్లి, ఫిబ్రవరి 08, ప్రజాజ్యోతి:** మండలలోని కిష్టారం గ్రామ పంచాయతీ రామాలయం నుండి అంగన్వాడీ భవనం వరకు క్రింద 80 లక్షల వ్యయంతో 940 మీటర్ సీసీ రోడ్డు మంజూరు చేసిన కోయగూడెం మాజీ సర్పంచ్ కోరం ఉమా పూజ కార్యక్రమం నిర్వహించి కొబ్బరికాయ కొట్టి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కిష్టారం సర్పంచ్ కొర్స రామ కృష్ణ, ఉప సర్పంచ్ లక్ష్మి నారాయణ, కోయగూడెం సర్పంచ్ సుభాష్ చంద్ర బోస్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డ్ సభ్యులు, వర్క్ ఇన్స్పెక్టర్ దిలీప్, నాయకులు పెరుగు సత్యనారాయణ, రేఖ శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు నగదు రహిత వైద్యం అందించాలి

- ఉపాధ్యాయుల సర్వీసు రూల్స్ విడుదల చేయాలి
- పీఆర్సీని అమలు చేయాలి : చావ రవి డిమాండ్



**టేకులపల్లి, ఫిబ్రవరి08, ప్రజాజ్యోతి:** ప్రభుత్వ విద్యా రంగంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ఉద్యోగులకు హెల్త్ కార్డులపై నగదు రహిత వైద్యం, పిఆర్సీ నివేదికను వెంటనే తెప్పించుకుని సంఘాలతో చర్చించి సమంజసమైన ఫిట్మెంట్ 2023 జులై 1 నుండి అమలు చేయాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి డిమాండ్ చేశారు. ఆదివారంబొమ్మనపల్లిలో టిఎస్ యుటిఎఫ్ కార్యకర్తల సమావేశంలో టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడుచావ రవి మాట్లాడాతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారనిఆయన తప్పుబట్టారు. 2024 మార్చి నుండి రిటైరైన ఉద్యోగుల బకాయిలు చెల్లించాలని, పెండింగ్ బిల్లులు క్లియర్ చేయాలని, డిఎ వాయిదాలను విడుదల చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ దుర్గా భవాని మాట్లాడుతూ రాష్ట్రపతి ఉత్తర్వులు 2018 కి అనుగుణంగా ఉపాధ్యాయుల సర్వీసు నిబంధనలను రూపొందించి డిఈఒ, డిప్యూటీ ఇఒ, ఎంఈఒ తదితర పర్యవేక్షణ అధికారుల పోస్టులు భర్తీ చేయడం ద్వారా విద్యా శాఖలో నెలకొన్న సంక్షోభాన్ని నివారించాలని ఆయన కోరారు. టెట్ మినహాయింపు విషయంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని అర్హత మార్కులను తగ్గించి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమం అనంతరం ఇటీవల మరణించిన బొర్రా రామరావు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బి రాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్ వెంకటేశ్వర్లు, బి కిషోర్ సింగ్, జిల్లా కార్యదర్శి ఎం పద్మారాణి, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు వీరన్న, టేకులపల్లి మండల ప్రధాన కార్యదర్శి బి లక్ష్మణ్, జిల్లా క్రీడా విభాగ జిల్లా కన్వీనర్ మంజీలాల్, మండల భాద్యులు సత్యశ్రీ, భానుప్రియ, నాగమణి, మాన్ సింగ్, రాంచందర్, కె. రాణి, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## పాబోలు స్వాతిని ఆశీర్వదించండి



**ఇల్లందు, ఫిబ్రవరి 8, ప్రజాజ్యోతి:** మున్సిపల్ ఎన్నికల్లో ఐక్య కూటమి బలపరిచిన 18వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థిని పాబోలు స్వాతి మణికిరణ్ ను వార్డు ప్రజలు ఆశీర్వదించాలని కోరుతూ ఆదివారం ఆ పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వార్డు సమస్యల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉన్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని పాబోలు స్వాతి మణికిరణ్ కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గత పాలకవర్గంలో కౌన్సిలర్ గా వార్డును అభివృద్ధి చేయడం జరిగిందని, ప్రజలు ఆదరించి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ దరిపల్లి కళావతి, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

**ప్రస్తుతం జరుగుతున్న కార్పొరేషన్, మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో కొత్తగూడెం కార్పొరేషన్ లో ఈసారి స్పష్టమైన మెజార్టీ ఏ పార్టీకి దక్కే అవకాశాలు చాలా తగ్గుతున్నాయన్న అంచనాలు రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తున్నాయి. కాంగ్రెస్, సీపీఐ, బీఆర్ఎస్ మూడు పార్టీలూ వేరువేరుగా బరిలో నిలవడంతో ఈ ఎన్నికలు త్రిముఖ పోరుగా మారాయి. దీని ఫలితంగా స్పష్టమైన ఆధిక్యం లేకుండా హంగ్ కార్పొరేషన్ ఏర్పడే పరిస్థితి కనిపిస్తోందన్నది ప్రధాన చర్చగా మారింది.**

● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి

# స్పష్టతలేని బరి...
# హంగ్ సంకేతాలు..!?




- కొత్తగూడెం కార్పొరేషన్ లో అనిశ్చిత వాతావరణం
- స్పష్టమైన మెజార్టీకి దూరంగా మూడు ప్రధాన పార్టీలు
- కాంగ్రెస్, సీపీఐ, బీఆర్ఎస్ మధ్య త్రిముఖ పోరు
- మేయర్ పీఠం కోసం ఎన్నికల తర్వాతే అసలు రాజకీయాలు?
- ఇల్లందు, అశ్వరావుపేట మున్సిపాలిటీలలో కాంగ్రెస్ అనుకూలం..
- తొలిసారి ఖాతా తెరవనున్న బిజెపి..

**భద్రాద్రి కొత్తగూడెం, జిల్లా ప్రతినిధి | ఫిబ్రవరి 08, ప్రజాజ్యోతి :** ప్రస్తుతం జరుగుతున్న కార్పొరేషన్, మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో కొత్తగూడెం కార్పొరేషన్ లో ఈసారి స్పష్టమైన మెజార్టీ ఏ పార్టీకి దక్కే అవకాశాలు చాలా తగ్గుతున్నాయన్న అంచనాలు రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తున్నాయి. కాంగ్రెస్, సీపీఐ, బీఆర్ఎస్ మూడు పార్టీలూ వేరువేరుగా బరిలో నిలవడంతో ఈ ఎన్నికలు త్రిముఖ పోరుగా మారాయి. దీని ఫలితంగా స్పష్టమైన ఆధిక్యం లేకుండా హంగ్ కార్పొరేషన్ ఏర్పడే పరిస్థితి కనిపిస్తోందన్నది ప్రధాన చర్చగా మారింది. కొత్తగూడెం కార్పొరేషన్ లో మొత్తం 60 డివిజన్లు ఉండగా, పాలక పక్షంగా నిలవాలంటే కనీసం 31 డివిజన్లలో గెలుపు సాధించాల్సి ఉంటుంది. అయితే ప్రస్తుతం ఉన్న రాజకీయ సమీకరణాలు చూస్తే ఏ ఒక్క పార్టీ కూడా ఈ 'మ్యాజిక్ ఫిగర్'ను దాటే పరిస్థితి కనిపించడం లేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇది కొత్తగూడెం చరిత్రలో తొలిసారిగా కార్పొరేషన్ ఎన్నికలు కొత్త రాజకీయ వాతావరణాన్ని సృష్టించే అవకాశముందని విశ్లేషకులు చెబుతున్నారు.

### ››› త్రిముఖ పోరు..

రాష్ట్రవ్యాప్తంగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి సహజంగానే కొంత ఆధిక్యం ఉన్నప్పటికీ, కొత్తగూడెం నియోజకవర్గంలో సీపీఐ ఎమ్మెల్యే ఉండటం వల్ల అక్కడ సీపీఐకి బలమైన పట్టు ఉంది. పట్టణ కేంద్రంతో పాటు పాత కార్మిక వర్గ ప్రభావం ఉన్న డివిజన్లలో సీపీఐకి గట్టి మద్దతు కనిపిస్తోంది. మరోవైపు ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్ కూడా ఈ ఎన్నికల్లో గట్టి పోటీ ఇస్తోంది. క్యాడర్ బలం, గత ఎన్నికల అనుభవంతో బీఆర్ఎస్ కూడా కీలక స్థానాలు దక్కించుకునే అవకాశాలు ఉన్నాయని అంచనా. ఈ మూడు పార్టీల మధ్య ఓట్ల విభజన స్పష్టంగా కనిపిస్తుండటంతో, ఏ పార్టీ కూడా ఒంటరిగా కార్పొరేషన్ పై పట్టు సాధించే పరిస్థితి కనిపించడం లేదన్నది రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. అందువల్ల ఎన్నికల ఫలితాల తర్వాత మేయర్ పదవి కోసం అసలు రాజకీయ సమీకరణాలు మొదలయ్యే అవకాశం ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఎవరు ఎవరితో చేతులు కలుపుతారు..? ఎవరి మద్దతుతో మేయర్ పీఠం దక్కుతుంది..? అన్నది ఫలితాల తర్వాతే తేలనుంది.

### ››› ఇల్లందు, అశ్వరావుపేటలో మాత్రం కాంగ్రెస్ అనుకూలం..

ఇల్లందు, అశ్వరావుపేట మున్సిపాలిటీల్లో పరిస్థితి భిన్నంగా కనిపిస్తోంది. ఈ రెండు మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన ఆధిక్యం ఉందన్న అంచనాలు వినిపిస్తున్నాయి. దీంతో అక్కడ చైర్ పర్సన్ పదవిని కాంగ్రెస్ దక్కించుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. మొత్తంగా చూస్తే, జిల్లాలో జరుగుతున్న రెండు మున్సిపాలిటీలకు ఒకే విధమైన రాజకీయ చిత్రం ఉన్నప్పట్టికీ.. కొత్తగూడెం కార్పొరేషన్ లో మాత్రం ఈసారి ఎన్నికలు ఖచ్చితంగా అనిశ్చిత ఫలితాన్ని ఇవ్వనున్నాయన్న భావన బలంగా ఉంది.

### ››› బీజేపీకి కూడా ఖాతా తెరుచుకునే అవకాశం..

ఈసారి పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో మరో ఆసక్తికర పరిణామం కూడా చర్చకు వస్తోంది. కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో తొలిసారిగా బీజేపీ కూడా తన ఖాతా తెరవబోతుందన్న అంచనాలు రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి. అన్ని డివిజన్లలో అభ్యర్థులను బరిలోకి దించిన బీజేపీ, ముఖ్యంగా కొత్తకోట డివిజన్ లో బలమైన పోటీ ఇస్తోందన్న చర్చ సాగుతోంది. కాంగ్రెస్—సీపీఐ—బీఆర్ఎస్ మధ్య ఓట్ల విభజన నేపథ్యంలో కనీసం ఒకటి లేదా రెండు డివిజన్లలో అయినా బీజేపీ గెలిచి కార్పొరేషన్ లో అడుగు పెట్టే అవకాశముందని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. మొత్తంగా చూస్తే, కొత్తగూడెం కార్పొరేషన్ లో ఈసారి స్పష్టమైన మెజార్టీ లేకుండా హంగ్ పరిస్థితి ఏర్పడే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఎన్నికల తర్వాత మేయర్ పీఠం కోసం జరిగే రాజకీయ లెక్కలే పట్టణ పాలన దిశను నిర్ణయించే పరిస్థితి నెలకొననుంది. దీంతో స్వతంత్రులు, చిన్న పార్టీల పాత్ర కీలకంగా మారే అవకాశం ఉండటంతో, ఫలితాల తర్వాత కొత్తగూడెం రాజకీయాలు మరింత ఉత్కంఠభరితంగా మారనున్నాయన్న అంచనాలు జిల్లావ్యాప్తంగా వినిపిస్తున్నాయి.

## కీలకంగా ఇండిపెండెంట్లు..

కొత్తగూడెం కార్పొరేషన్ తో పాటు ఇల్లందు, అశ్వరావుపేట మున్సిపాలిటీల్లో కూడా పలువురు అభ్యర్థులు స్వతంత్రులుగా బరిలో నిలిచారు. మొదట వీరిని తేలికగా తీసుకున్నప్పటికీ, ప్రస్తుతం ఉన్న త్రిముఖ పోటీ పరిస్థితుల్లో ఈ ఇండిపెండెంట్లు ఫలితాల తర్వాత కీలకంగా మారే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఏ పార్టీకి స్పష్టమైన మెజార్టీ రాని పరిస్థితిలో, ఒక్కో డివిజన్ లో గెలిచే స్వతంత్ర అభ్యర్థుల మద్దతే మేయర్, చైర్ పర్సన్ పదవుల సమీకరణాలను నిర్ణయించే స్థాయికి వెళ్లే అవకాశం ఉందన్న అంచనాలు వినిపిస్తున్నాయి.